# సంగంబండ ప్రాజెక్టును సందర్శన..



మక్తల్,మార్చి 13 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గంలో సంగంబండ ప్రాజెక్టును సందర్శించి అనంతరం సంగంబండ వద్ద నిర్వహించిన వాకిటి శ్రీహరి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచందరెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) టిపిసిసి అధికార ప్రతినిధి పిసిసి ఛైర్మన్ కల్లుగీత శాఖ కేశం నాగరాజుగౌడ్, బికెఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణరెడ్డి, కె. ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ వనజమ్మ, ఎన్నారై పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, మక్తల్ పార్టీ అధ్యక్షులు గణేష్, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కేశవరెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు, గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సంగంబండ ప్రాజెక్టును సందర్శిస్తున్న డిప్యూటి సీఎం, మంత్రులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు



మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల/నారాయణపేట

# డిజిటల్ రంగం సెమి కండక్టర్స్‌తో ముడిపడి ఉంది..

**వర్చువల్ విధానంలో పియులో సెమీ**

**కండక్టర్స్ ఫాబ్రికేషన్ ఫెసిలిటీస్ శిలాఫలకం ప్రారంభం ప్రధానమంత్రి నరేంద్రమోడీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి13 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో లైబ్రరీ ఆడిటోరియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌లలో నరెంద్రమోడీ వర్చ్యువల్ ద్వారా సెమి కండక్టర్స్ ఫాబ్రికేషన్ ఫెసిలిటీస్ శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ మాట్లాడుతూ సువర్ణ అక్షరాలతో లిచంచదగ్గ రోజని, సెమి కండక్టర్స్ తయారీ పరిశ్రమలను దోలేరా స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (డిఎస్ఐఆర్)ను గుజరాత్‌లో అవుట్ సోర్డ్స్ సెమి కండక్టర్స్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓఎస్ఎటి)ను అస్సాం, సానంద్, గుజరాత్‌లో స్థాపించడంతో ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచామని చెప్పారు.నేటి యుగంలో సెమి కండక్టర్ ఉపయోగించని ఎలక్ట్రానిక్ పరికరం ఉండదని, రోజువారి జీవితంలో ముఖ్యభాగం అయ్యాయన్నారు. ఈ చిప్ కొరత కారణంగా ఆటో మొబైల్ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొందని, ఈ పరిశ్రమలతో ఆ కష్టాలు తీరి, డిజిటల్ రంగం పురోగతి చెందుతుందన్నారు. సెమి కండక్టర్స్ తయారీ కోసం 1.25 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించామని అన్నారు. అనంతరం ఉప కులపతి ప్రొ॥ లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ భారతదేశం సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతుందని, యువత అవకాశాలను అందిపుచ్చుకుని భారతదేశ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలన్నారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ఇంఛార్జి రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి, వివిధ కాలేజీల ప్రిన్సిపాళ్లు డా. చంద్రకిరణ్, డా. ఎ. భాస్కర్, డా. బషీర్ అహ్మద్, పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. కృష్ణయ్య వివిధ డిపార్టుమెంట్ల విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మోడీ ప్రసంగాన్ని వింటున్న విసి ప్రొఫెసర్లు



హాజరైన విద్యార్థులు, ప్రొఫెసర్లు, పియు సిబ్బంది

# గద్వాల జేజమ్మకే అధిష్టానం మొగ్గు..

- పంతం నెగ్గించుకున్న డీకే అరుణ
- మహబూబ్‌నగర్ బీజేపీ అభ్యర్థిగా టికెట్ ఫైనల్
- పార్టీ శ్రేణులు.అభిమానుల సంబురాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 13, ప్రభాతవార్త:** ఎట్టకేలకు ఉత్కంఠకు తెరపడింది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం టికెట్ బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేటాయిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకున్నది. ఈమేరకు బుధవారం రాత్రి ప్రకటించిన బీజేపీ ఎంపీ అభ్యర్థుల రెండో జాబితాలో ఆమె పేరును ఖరారు చేస్తూ అధిష్టానం ప్రకటించింది. దీంతో డీకే అరుణ అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తు సంబురాలు సంబురాలు చేసుకున్నారు. ఔర్ ఏక్ మోడీ సర్కార్.. డీకే గెలుపు ఖాయమంటూ నినాదాలు చేశారు.

**డీకే అరుణ రాజకీయ ప్రస్థానం..**

1960లో జన్మించిన డీకే అరుణ తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, ఎమ్మెల్యేగా గద్వాల శాసన సభ నుంచి ప్రాతినిధ్యం వహించారు. - 2004-2018వరకు ప్రత్యక్ష రాజకీయంలో ఉన్నారు.

- 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో స్థానం పొంది ఉమ్మడి పాలమూరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించారు.
- తొలి మహిళా నేతగా రికార్డు కూడా సాధించారు. కుటుంబ నేపథ్యం కూడా రాజకీయంలో ఉండడంతో బాగా కలిసివచ్చిందని చెప్పవచ్చు. ఆమె తండ్రి చిట్టెం నర్సిరెడ్డి, సోదరుడు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మక్తల్ నియోజకవర్గంలో గెలుపొందగా, ఆమె మామ, భర్త గద్వాల నుంచి ఎన్నికయ్యారు.
- డీకే అరుణ 1996,1998,1999లో గద్వాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు.
- 2004లో గద్వాల నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ఇక వెనుతిరిగి చూడలేదు.
- 2009లో ఎన్నికల్లోనూ గెలిచి రాష్ట్రం మంత్రివర్గంలో చోటు సంపాదించారు. చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.
- 2014లో గెలిచి హ్యాట్రిక్ విజయంతో రికార్డు సాధించారు.
- 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు.
- 2019నుంచి మార్చిలో అమిత్ షా సమక్షంలో బీజేపీలో చేరారు. 2020 సెప్టెంబర్ 27నుంచి అప్పటి నుంచి ప్రస్తుతం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేయలేదు. ఆమె కూతురు స్నిగ్ధ రెడ్డి బరిలో నిలుస్తారనుకున్న అది కూడా జరగలేదు.



డికె అరుణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

# రైతులందరికీ రైతు భరోసా అమలు చేస్తాం..

**200 యూనిట్ల వరకు బిల్లు కట్టాల్సిన పనిలేదు**

**సంగంబండ పూర్తిచేస్తాం**

**ముందు చూపుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞం చేపట్టింది**

**పాలమూరు నుంచి వచ్చిన సీఎం కృష్ణాజలాలు**

**మళ్లించే కార్యక్రమాన్ని ప్రారంభించారు**

**కృష్ణ, గోదావరి జలాలను మళ్లించే శక్తి సామర్థ్యాలు,**

**ఆలోచన కలిగిన నాయకుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**మక్తల్ సభలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మల్లు**

**ప్రజల కోసం పరితపించే నాయకుడిని ఎన్నుకోవడం మీ అదృష్టం**

**శ్రీహరి నిరంతరం శ్రామికుడు,**

**వంశీచందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**

**నారాయణపేట ప్రతినిధి/ మక్తల్,మార్చి13 ప్రభాతవార్త:** ఈ రాష్ట్రంలోని రైతులందరికీ రైతుభరోసా పథకాన్ని తూచాతప్పకుండా అమలు చేస్తామని డిప్యూటి సీఎం భట్టివిక్రమార్క మల్లు అన్నారు. కొండలు,రాళ్లు,రోడ్లకు భూస్వాములకు కాకుండా సాగు చేసుకుంటున్న నిరుపేదలకు రైతు భరోసా అందాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే మొదట ఒక్క ఎకరంతో మొదలుపెట్టి మూడు ఎకరాల వరకు రైతులకు నగదు జమ చేశాం. తాజాగా 4 ఎకరాల రైతులకు డబ్బులు వేయడం మొదలుపెట్టాం, త్వరలోనే మిగిలిన రైతులందరికీ నగదు జమ చేస్తామన్నారు. అర్హత కలిగిన నిరుపేదలు 200 యూనిట్ల వరకు కరెంటు కాల్చుకుంటే బిల్లు కట్టాల్సిన పని లేదన్నారు. ఎవరైనా లబ్దిదారుల పేర్లు పొరపాటున లిస్టులో రాకపోయినా బిల్లు కట్టాల్సిన పని లేదని వారిని ఒత్తిడి చేయొద్దని మా అధికారులకు స్పష్టంగా చెప్పినట్లు భట్టి భరోసా ఇచ్చారు. లిస్టులో రాని అర్హులు ఎంపిడిఓ కార్యాయానికి వెళ్లి మీ కరెంటు బిల్లు, తెల్ల రేషన్‌కార్డు, ఆధార్ కార్డు అందించి జీరో బిల్లు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది చేసేదే చెబుతుంది అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాం, మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రారంభించాం. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించాం.ముందే చెప్పాం మొదలు పెట్టామన్నారు.ఇటీవలే భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ముందు చూపుతోనే ఈ రాష్ట్రంలో జలయజ్ఞం కార్యక్రమాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో భాగంగానే 70 వేల ఎకరాలకు నీరందించే సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం జరిగిందన్నారు బండ పగులగొడితే 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ కోరారు. బండ పగిలి గలగల నీరు పారుతుంటే అంతకంటే ఆనందం ఏముంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంటే గత 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కటి పూర్తి కాలేదన్నారు. పైన రిజర్వాయర్ కింద కాలువలు పూర్తయిన ఒక బండ పగలగొట్ట లేకపోయిన చరిత్ర గత ప్రభుత్వానిది అన్నారు. వారి నిర్లక్ష్యం మూలంగా నీళ్లలేక పదేళ్లపాటు ఈ ప్రాంత రైతులు పంటలను ఎండబెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. కృష్ణ, గోదావరి దక్కన్ పీఠభూమి అర్థం చేసుకున్న నాయకుడు జల వనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సుదీర్ఘకాలం పిసిసి అధ్యక్షునిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృష్ణ,గోదావరి జలాలను మళ్ళించే శక్తి సామర్థ్యాలను ఆలోచన కలిగిన నాయకుడన్నారు. పాలమూరు ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఈ ప్రాంతంపై ఆయనకు పూర్తి అవగాహన ఉందన్నారు. పాలమూరు సమస్యలు తెలిసే జూరాల నుంచి కొడంగల్, నారాయణపేట ప్రాంతాలకు ఎత్తిపోతల ద్వారా కృష్ణ నీళ్లు మళ్లించే కార్యక్రమాన్ని ప్రారంభించారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ఎంపి అభ్యర్థిగా అచల భారత కాంగ్రెస్ కమిటి డా. వంశీచందర్‌రెడ్డిని ప్రకటించింది. వంశీని గెలిపించండి మీకు ఇచ్చిన హామీలన్నింటిని పూర్తిచేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఇందిరమమ రాజ్యం మక్తల్‌కు అండగా ఉంటుందన్నారు. వంశీచందర్‌రెడ్డి విద్యార్థి యువజన నాయకుడిగా ఎదిగారని తెలిపారు. వంశీ గెలవక ముందే వందల కోట్ల నిధులు పాలమూరుకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గెలిచాక ఏ ఎంపి చేయని విధంగా వంశీ పని చేస్తాడన్న పూర్తి నమ్మకం తనకుందని డిప్యూటి సీఎం తెలిపారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలు రావాలి విద్యార్థులు చదువుకోవాలి నిరుద్యోగులకు ఉపాధి దొరకాలి అనే ప్రణాళికలు చేయగలిగిన చదువుకున్న వ్యక్తి ఎంపి అయితే ఈ ప్రాంతానికి ఇంతకన్నా ఎక్కువ ఏముంటుందని అన్నారు. 33/11 కెవి సబ్ స్టేషన్, దేవరకద్రలో డిగ్రీ కళాశాల వంటి పనులన్నింటిని పూర్తి చేస్తామన్నారు.



పజలకు అభివాదం చేస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న డిప్యూటి సీఎం మల్లుభట్టి విక్రమార్క



గజమాలతో మంత్రులను సన్మానిస్తున్న దృశ్యం

# నాగర్‌కర్నూల్ అభ్యర్థిని గెలిపిద్దాం.. మోదికి గిఫ్ట్‌గా ఇద్దాం..!

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**

**గద్వాల ప్రతినిధి మార్చి 13 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగానే కాదు తెలంగాణలోనూ మోదీ ప్రభంజనం మొదలైందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. జోగులాంబ అమ్మవారి ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం అన్నారు. అన్ని సర్వేలు, బిజెపికి అనుకూలంగానే ఉన్నాయని కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మీ ఓటు వృధా అయినట్లే అన్నారు. ఇక్కడ బిజెపి అభ్యర్థి భరత్‌ను గెలిపిస్తేనే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కేంద్రంతో సంఖ్యత లేకుంటే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ మాదిరిగానే అహంకార ధోరణితో ముందుకు వెళ్తోందన్నారు. ఈ దేశంలోని గల్లి నుండి ఢిల్లీ వరకు అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వమే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల కట్టెలపొయ్యి సమస్యను ఉజ్వల గ్యాస్ ఇచ్చి పరిష్కరించాం అన్నారు. రైతులకు పెట్టుబడులు, నిరుపేదలకు రేషన్ బియ్యం ఇస్తున్నది. బిజెపి ప్రభుత్వం అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నష్టపోయిన ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ మోసపూరిత హామీలతో మోసపోతున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చి ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ 90 రోజులు పాలనపై ప్రజల్లో అసంతృప్తి మొదలైందన్నారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు 17 ఎంపీ సీట్లు గెలిపిస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అంటున్నారన్నారు. మరోసారి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లు రాహుల్‌కు ప్రధాని అయ్యే స్థాయి లేదు. దేశం అభివృద్ధి కావాలన్నారు. నాగర్‌కర్నూల్ అభివృద్ధి కావాలన్నా అక్కడ మోదీని ఇక్కడ భరత్‌ను గెలిపించుకోవాలన్నారు. ఎంపీ రాములు మాట్లాడుతూ మోదీ ఆధ్వర్యంలోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యం అన్నారు. భరత్‌కు రెండు సార్లు జడ్పీచైర్మన్‌గా అవకాశం వచ్చిన కుట్ర పూరితంగా అడ్డుకున్నారన్నారు. ఆర్టికల్ 370 రద్దులో పార్లమెంటు మోదీ టీమ్‌లో నేను ఉండటం నా అదృష్టం అన్నారు. ఈ ప్రాంతానికి ఏ అవసరం ఉన్నా పరిష్కారిస్తామని మాట ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వనపర్తి లోక్‌నాథ్, రెడ్డి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి రాష్ట్ర నాయకులు , రఘునందన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సుధాకర్‌రావు, రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ సభ్యులు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

# వచ్చే పార్లమెంట్ ఎన్నిలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**ఎన్నికలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 13 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నిలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని ఎన్నికలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లాకలెక్టర్ కోయశ్రీహర్ష ఎన్నికల అధికారులనుఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికలకొరకు నోడల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరియల్ రూట్‌మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు. ఎడి సర్వ్వారు నారాయణపేట, మక్తల్ నియోజకవర్గం రూట్‌మ్యాప్ చేసుకోవాలని తెలిపారు. రిసెప్షన్ కేంద్రాలలోఎన్నికల సామాగ్రి పంపిణీ జరుగుతుందని, మహబూబ్‌నగర్‌లో ఎన్నికల కౌంటింగ్ ఉంటుందన్నారు. ఎన్నికల పరిశీలకులు చెక్‌పోస్టులు తనిఖీ చేస్తారని తెలిపారు. ఎస్‌డిసిసి ఎంసిసి రిపోర్టులు చూసుకోవాలని మహబూబ్‌నగర్ వాళ్లతో కో ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. 28న ఎమ్మెల్సీ పోలింగ్ ఉంటుందని జడ్పీ సీఈఓ చూసుకోవాలన్నారు. అడిషనల్ డిఆర్‌డిఎ కంట్రోల్ రూమ్ చూసుకోవాలన్నారు. జిల్లా ఫిషరీస్ అధికారి పోస్టల్ బ్యాలెట్లు చూడాలన్నారు. ఆన్‌లైన్‌యాప్ ఉంటుందని ఆర్వోస్తో కో ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. కో ఆపరేటివ్ వాళ్ళు ఎక్స్‌పెండిచర్ చూసుకోవాలని, రవాణా అధికారి వెహికల్స్ ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 14 నాటికి అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. కెమెరాలను బిగించాలని వాహనాలకు జిపిఎస్ పెట్టాలన్నారు. ప్రతి సెక్టార్‌కి ఒక బస్సు ఏర్పాటు చేయాలన్నారు. డిపిఆర్ఓ ఎంసిఎంసి చూసుకోవాలని, వ్యవసాయశాఖ వారు మెటీరియల్, శిక్షణ ఇవ్వాలని సిబ్బందికి ఎస్డీసితో కో ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. పశు సంవర్ధకశాఖ అధికారి కొత్త ఎపిక్ కార్డులు చూసుకోవాలని తెలిపారు. డిపిఓ అధికారి పోలింగ్ పార్టీ వాళ్లకు భోజనం పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, ఎస్‌డిసి రాజేందర్‌గౌడ్, జడ్పీ సీఈఓ, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# అగ్గికి బుగ్గి.. హరిత మొక్కలు..!

**మానవాళికి జీవనాధారం చెట్లు.. మొక్కల సంరక్షణపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించాలి**



**చిన్నచింతకుంట,మార్చి 13 ప్రభాతవార్త :** మానవాళికి జీవనాధారం చెట్లు దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కోట్లు ఖర్చుచేసి హరితహారం పథకం కింద గ్రామీణ ప్రాంతాలలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటింది. దీనిని సంరక్షించేందుకు ఉపాధి హామీ కూలీలు నిరంతరం పని చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం దీనికి విరుద్ధంగా మొక్కలను అగ్గికి బుగ్గి చేస్తున్నారు. ఉపాధి హామీ కింద ప్రతి మొక్కను సంరక్షిస్తూ దాని ఎదుగుదలకు వేల రూపాయలు ఖర్చు చేస్తుంది. మొక్క పెరిగి వృక్షంగా మారితే పర్యావరణ పరిరక్షణతో పాటు సకాలంలో వర్షాలు కురుస్తాయని పర్యావరణ వేత్తలు తెలుపుతున్నారు. గ్రామాలలో మాత్రం రైతులు, ప్రజలు దీనిని పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డుకిరువైపులా నాటిన మొక్కలను ప్రతిరోజు ఉపాధి కూలీలు మొక్క మొదలు వద్ద చెత్తను తొలగించి నీరుపోస్తూ మొక్క ఎదుగుదలకు కష్టపడుతున్నారు. రైతన్నలు మాత్రం తమ పొలాల గట్టుపై ఉన్న పొదలను తొలగించేందుకు మంటలు వేసి వదిలేస్తున్నారు. దీని కారణంగా హరితహారం కింద నాటిన మొక్కలు అగ్గికి బుగ్గి మాడిపోతున్నాయి. ఎన్నో నెలలుగా పెంచుతున్న మొక్కలు రైతన్నలు వేస్తున్న మంటలకు మాడిపోతున్నాయి. ఉపాధి హామీ మొక్కలు పెరిగి వృక్షాలుగా మారి రైతులకే మేలు చేస్తాయని అలాంటి మొక్కలను అగ్గికి బుగ్గి చేయడంపై ఉపాధి హామీ అధికారులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిమార్లు రైతులకు, ప్రజలకు ఉపాధి మొక్కలపై అవగాహన కల్పిస్తున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మండలంలోని ఎర్నాల చౌరస్తా నుంచి పల్లమర్రి గ్రామ శివారు వరకు ప్రధాన రహదారి ఇరువైపులా రైతులు తమ పొలాల గట్లపై ఉన్న పొదలను అగ్గిరాసి వదిలేయడంతో ఆ మంటలు హరితహారం మొక్కలను కూడా బుగ్గిచేశాయి. ఇప్పటికైనా రైతన్నలు తమ పొలాల గట్లపై పొదలను తొలగించేటప్పుడు హరిత మొక్కలను పరిరక్షించేలా బాధ్యతలు తీసుకోవాలని ఉపాధిహామీ మొక్కలను మంటలకు బుగ్గిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఉపాధి హామీ అధికారులు హెచ్చరిస్తున్నారు. హరితహారం మొక్కలపై ఆయా గ్రామాల్లో మండల, గ్రామస్థాయి అధికారులు అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



అగ్గికి ఆహుతైన హరితహారం మొక్కలు

వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

నారాయణపేట జిల్లా ః
నారాయణపేట, రూరల్, క్రైం, మాగనూరు, నర్వ, కృష్ణ, మరికల్,కోస్గి, గుండుమాల్, కొత్తపల్లి, మద్దూర్,దామరగిద్ద, ధన్వాడ,మద్దూర్, ఫోటో గ్రాఫర్

వనపర్తి జిల్లా ః
వనపర్తి మండలం, వనపర్తి అర్బన్

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఇంటర్వ్యూ తేదిః
తేదిః 15.03.2024 (శుక్రవారం) ఉదయం 11 గం.కు
జడ్చర్ల యూనిట్ కార్యాలయం నందు
ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9441615424

## ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం..

**ముఖ్య అతిథిగా హాజరైన తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి టౌన్, మార్చి 13, ప్రభాతవార్త :** ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో సితార ఫంక్షన్ హాల్ లో ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ పిలుపుమేరకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. బుధవారం నాడు ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులకు తినిపించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్‌కి వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్‌కి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు:సిఐ శివశంకర్



**నారాయణపేట ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కవాతు నిర్వహించడం జరుగుతుందని సిఐ శివశంకర్ తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం సాయంత్రం దామరగిద్ద మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కానుకుర్తి, గుడముంకన్ పల్లి గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐటిబిపి) కవాతు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట సిఐ శివశంకర్ మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని సిఐ తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రతా భావం లేకుండా భరోసా కల్పిస్తామని సిఐ తెలిపారు. కార్యక్రమంలో దామరగిద్ద ఎస్సై వసంత, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే,ఏఐసీసీ కార్యదర్శి



**కొత్తకోట, మార్చి 13, ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు శ్రీదేవి థియేటర్ యజమాని రామకృష్ణ రెడ్డి గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వీరితోపాటు జడ్పీవైస్ చైర్మ న్ వామన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మెస్త్రి శ్రీను, లతీఫ్, బాలస్వామి, శేఖర్ రెడ్డి, శివరాములు, కరాటే శివ, శ్రీకాంత్, నాగన్న యాదవ్, బాలనారాయణ, రాములు, మాసన్న సాయిలు తదితరులు ఉన్నారు.

## ఎంపీ టికెట్ నాకే వస్తుంది: బీజేపీ రాష్ట్ర కోశాధికారి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 13, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ టికెట్ తనకే వస్తుందని బీజేపీ రాష్ట్రకోశాధికారి బండారిశాంతికుమార్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 2014, 1019 లో టికెట్ తనకు ఇవ్వలేదని, రెండెసార్లు పార్టీకోసం టికెట్ త్యాగంచేశానని, ఈ సారి మాత్రం తనకే వస్తుందని పేర్కొన్నారు. బీసీ బిడ్డ అ యిన తనకే టికెట్ కేటాయించాలని అధిష్టానానికి ఇప్పటికే వివరించినట్లు తెలిపారు. పాలమూరు ఎంపీ టికెట్‌కు పెద్ద ఎత్తున పోటీ ఉన్నందుకే మొదటి లిస్ట్‌లో ప్రకటించిన 9మంది అభ్యర్థుల్లో మమహబూబ్‌నగర్ అభ్యర్థి పేరు ప్రకటించలేదని తెలిపారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..



**చిన్నచింతకుంట, మార్చి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సాందీప పాఠశాలలో బుధవారం స్వయ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను చక్కగా బోధించారు. విద్యార్థులు డీఈఓ, ఎంఈఓ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుగా 26 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. వీరిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య, ప్రిన్సిపాల్, కృష్ణయ్యలు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, నవీన్, అశోక్, రేవతి, రాగిణి, కవిత, ఫాతిమా, శ్రీలత, రేష్మా, అశ్విని పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**రాజాపూర్, మార్చి 13 ప్రభాతవార్త :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై రవి అన్నారు. మండలపరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మం గళవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎదురు పడడంతో పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ ఫిర్యాదు మేరకు చెన్నవెల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డికి సంబంధించిన టిప్పర్ టిఎస్ జీరో సిక్స్ యుసి 4342నంబర్ గల వాహనంలో పర్మిట్ వేబిల్ ఎలాంటి అనుమతి పత్రాలులేకుండా అక్రమంగా ఇసుకతరలిస్తున్న టిప్పర్ యజమాని చంద్రశేఖర్‌రెడ్డిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత..



**రాజాపూర్, మార్చి 13 ప్రభాతవార్త :** అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. మండల పరిధిలోని కుచ్చర్‌కల్ గ్రామంలోని ఓ కిరాణం దుకాణంలో బుధవారం ఉదయం అక్రమంగా మద్యం నిల్వ ఉంచారనే సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది పట్టుకున్నట్లు ఎస్సై కె. రవ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సుభాష్ రాథోడ్ ఫిర్యాదు మేరకు కుచ్చర్‌కల్ గ్రామానికి చెందిన కసారత్ శ్రీను తండ్రి చంద్రయ్య అనే వ్యక్తి ఎలాంటి పర్మిట్ అనుమతి లేకుండా అక్రమంగా 4.550 లీటర్ల 1200 రూపాయలు విలువగల మద్యం నిల్వ ఉంచి అధిక రేట్లకు అమ్ముతున్నాడనే సమాచారంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె. రవి తెలిపారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం:సిపిడిఓ



**రాజాపూర్, మార్చి 13 ప్రభాతవార్త :** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్య సాధ్యమని తల్లిబిడ్డకు ఎంతో సురక్షితమని సిడిపిఓ మెహరున్నిసా బేగం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ముదిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడి ఒకటవ సెంటర్ లో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ గుడ్లు, చేపలు, ఆకు కూరలు, పప్పులు, వివిధ రకాల పండ్లు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యానికి కావలసిన పోషకాలను అందిస్తూ రక్తహీనతల లాంటి వ్యాధులను దూరం చేస్తాయని పౌష్టికాహారం తీసుకున్నప్పుడే గర్భిణీ స్త్రీలు, తల్లిబిడ్డలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. కనుక పౌష్టికాహారం ఎంతో అవసరమని గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి, ఉపాధ్యాయులు కన్నయ్య, అంగన్‌వాడి టీచర్లు యు. అలివేలు, పి. రేణుక, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, ఆశ కార్యకర్త రాధా, ఆయమ్మలు, బాలమ్మ, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన స్మృతి వనం వాకర్స్ సంఘం ప్రతినిధులు



**గద్వాల ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** స్మృతి వనం వాకర్స్ అసోసియేషన్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు బుధవారం గద్వాల మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్ రాథోడ్‌ని కలిసి పార్కు అభివృద్ధి కోసం వినతిపత్రం ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. స్మృతి వనం అభివృద్ధి చేయుట గురించి మోహన్‌రావు అధ్యక్షతన సభ్యులు బాబు రెడ్డి, రాముడు, రాఘవేందర్ రావు, రంగస్వామి గౌడ్, తిమ్మప్ప, విజయరావు, హన్మంతు, మెడికల్ శాం, యూనుస్‌ముస్తాఖ్, మంజూరు మొయిన్‌లు కలిశారు. హైమాస్‌లైట్లు పార్కులో పిల్లలకు ఆడు స్థలం ప్రత్యేక ముగా, త్రాగునీరు, బాత్‌రూములు ఏర్పాటు చేయుట, యోగా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కమిషనర్ సానుకులంగా స్పందిస్తూ విజయంతో కలెక్టర్ కూడా తగిన ఆదేశములు ఇచ్చారని కమిషనర్ తెలిపారు.

# ఏకరూప దుస్తులను కుట్టించేందుకు చర్యలు తీసుకోవాలి...



సమావేశంలో మాట్లాడుతున్న
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) సంచిత్ గంగ్వార్

**స్వయం సహాయక బృందాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం... అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)సంచిత్ గంగ్వార్...**

వనపర్తి ప్రతినిధి, మార్చి 13, ప్రభాత వార్త : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు "అవసరమైన ఏకరూప దుస్తులను స్వయం సహాయక బృందాల ద్వారా కుట్టించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్వయం సహాయక బృందాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల పై డీఆర్డీవో, విద్యా సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టించి ఇవ్వడం జరుగుతుందని ఈ సారి జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి సకాలంలో ఏకరూప దుస్తులను అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఏకరూప దుస్తుల కుట్టుట కోసం మార్చి 15వ తేదీలోగా స్వయం సహాయక బృందాలను (సెల్ఫ్ హెల్ప్ (గ్రూప్) గుర్తించాలని డీఆర్డీవోకు సూచించారు. మార్చి 31వ తేదీ లోపు విద్యార్థుల నుంచి కొలతలు తీసుకొని కుట్టడానికి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. దుస్తుల కోసం వచ్చే బట్టను ముందుగా కట్టింగ్ కేంద్రాలను పంపించి అక్కడి నుంచి వాటిని కుట్టేందుకు మండలాల వారీగా స్వయం సహాయక బృందాలకు పంపించే ఏర్పాట్లు చేసేలా ఎంఈవోలకు బాధ్యతలు అప్పగించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో ఉమాదేవి, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ డీడబ్ల్యూవో నుషిత, విద్యా శాఖ అధికారులు యుగంధర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి...

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి**



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న
జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 13, ప్రభాతవార్త :** ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం ఆవరణ పరిసర ప్రాంతాలు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇబ్బందికి తెలిపారు. విద్యార్థులకు వండిన అల్పాహారం పరిశీలించి స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. విద్యార్థులకు వండిన అల్పాహారం పరిశీలించి స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. విద్యార్థులతో పాటే ఆయన కూడా అక్కడే అల్పాహారాన్ని తీసుకున్నారు. విద్యార్థులకు మెనూపకారంగా నాణ్యమైన వేడి వేడి భోజనం అందించాలని మరియు వచ్చే సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నందున పదవ విద్యార్థులకు ప్రత్యేకంగా స్నాక్స్ అందజేయాలని వసతి గృహ సంక్షేమ అధికారికి ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ వచ్చే సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని విద్యార్థులు అన్ని విషయాలు పక్కన పెట్టి ఏకాగ్రతతో చదువు పై శ్రద్ధ పెడితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని పరీక్షలు అనగానే విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని పరీక్షలు రాసే విధానంపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులను సబ్జెక్టుల వారిగా ప్రశ్నలు వేసి పాఠ్యాంశంలో సామర్థ్యాలను పరీక్షించారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వసతి గృహ సంక్షేమ అధికారిని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయం సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున ప్రతి విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా చూడాలని వసతి గృహ సంక్షేమ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి పి. రమేష్ గౌడ్ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో భోజనం
చేస్తున్న అధికారి బీరం సుబ్బారెడ్డి

# కార్మికుల స్థితిగతులు మారాలంటే ఉద్యమించాలి ఐఎఫ్టియు నేత పిలుపు



బీడీ కార్మికులతో ప్రత్యక్షంగా చర్చిస్తున్న
ఐఎఫ్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ్‌కుమార్

**ఆత్మకూరు మార్చి 3 , ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా బీడీ కార్మికుల స్థితిగతులు మారాలంటే ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఐఎఫ్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. అరుణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గడిచిన వారం రోజులుగా మక్తల్ నియోజకవర్గంలోనే కాకుండా వనపర్తి జిల్లా వ్యాప్తంగా బీడీ కార్మికులను ప్రత్యక్షంగా కలిసి ఈ నెల 16న కార్మికుల తరపున డిమాండు నోటీసు ఇచ్చేందుకు చైతన్య పరుస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి లక్షలాదిమంది బీడీ కార్మికులకు ప్రభుత్వాలు మారిన వారి స్థితిగతులు మార్చడంలో ఘోరంగా విఫలమవుతున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. 1000 బీడీలకు 350 రూపాయలు వేతనం చెల్లించాలని ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించి యజమాని వాటా చెల్లించకుండా అటు కార్మికుల శ్రమను దోచుకుంటూ వీటి ప్రభుత్వాలకు పన్నులు ఇవ్వబడుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ నెల 16న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికులు తరలివచ్చి చిన్నచింతకుంట మండల కేంద్రంలోని బీడీ పారిశ్రామిక యాజమాన్లకు డిమాండు నోటీసు అందించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంబడి బిడి కార్మిక సంఘం నాయకులు సామేలు, ముస్లామని కురుమన్న రాజు తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల వ్యయం విధులు నిర్వహించే

# అధికారులకు అవగాహన అవసరం : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న
అదనపు కలెక్టర్

**గద్వాల ప్రతినిధి మార్చి 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల వ్యయానికి సంబంధించిన విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని అదనపు కలెక్టర్ మునిని వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం గద్వాలలోని ఐడిఓసి సమావేశపు మందిరంలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిటి, వివిఎస్‌టి , ఎంసిఎంసి, అకౌంటింగ్ టీంలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు శిక్షణకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చున్నారు. జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్‌తో పాటు ఇతర అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పూర్తి ఖర్చులపై దృష్టి పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అభ్యర్థి చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణాలు ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. వీడియో సర్వే లైన్స్ టీమ్స్ అభ్యర్థులను సంబంధించిన ర్యాలీలు, సభలను చిత్రీకరించి అక్కడ వేదిక, కుర్చీలు బ్యానర్లు, తదితర వాటికి ఖర్చు వివరాలను అకౌంటింగ్ టీం అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ట్రేనర్‌రమేశ్‌తో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరేశ్, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులు

# ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్ : జిల్లా ప్రిన్సిపాల్ సెక్షన్ జడ్జి



విలేకర్లతో మాట్లాడుతున్న జిల్లా ప్రిన్సిపల్ సెక్షన్ జడ్జి కే.కుశ

**గద్వాల ప్రతినిధి మార్చి 13 ప్రభాతవార్త:** ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులందరు అధిక సంఖ్యలో పాల్గొని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెక్షన్స్ జడ్జి కె.కుశ తెలిపారు. బుధవారం జిల్లాకోర్టులోని తన చాంబర్లో ఆయన మాట్లాడుతూ 2024లో మొదటిసారిగా జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో దాదాపు 6000కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించనున్నట్లు ఆయన తెలియజేశారు. గతంలో కూడా 6020 కేసులను పరిష్కరించడం జరిగిందని ఆయన గుర్తు చేస్తు, అదే స్ఫూర్తితో ఈసారి కూడా కేసుల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పోలీసు, రెవెన్యూ బార్ అసోసియేషన్, ప్రాసిక్యూషన్, ఇన్సూరెన్సు బ్యాంకు సమస్యలతో పాటు కంపెనీల సమస్యలు, భూ సేకరణ లాంటి సమస్య లను రాజీవ్ మార్గం ద్వారా కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 16న శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు జాతీయ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కక్షిదారులు తమ కేసుల పరిష్కారం కోసం ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు...



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు ఎ మ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరా రు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సం దర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన 60 రోజుల్లో 6 గ్యారం టీల్లో భాగంగా 4 గ్యారంటీలను అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగు తుందన్నారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మె ల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ వారి సంక్షేమానికి అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు



**కొత్తకోట, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యులు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా జాగృతి వనపర్తి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దాసరి విజయ్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**వనపర్తిటౌన్, మార్చి13, ప్రభాతవార్త:** వనపర్తిజిల్లాలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వాదం అందించి శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మరియు కాంగ్రెస్ నాయ కులు లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందిమల్ల చంద్రమౌళి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు స్వచ్ఛంద సంస్థ ఆర్థికసహాయం



**కొత్తకోట, మార్చి13, ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన జనంపల్లి దాసు (75) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న జె.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు ఉపాధ్యాయులు జె. భక్తరాజు, సతీష్ రాజు, జె. ఆర్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ బ్రహ్మంచారిని పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్, మార్చి 13, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ అపోలో ఆసుపత్రిలో కిడ్నీ స్టోన్ శస్త్రచికిత్స చేయించుకున్న వనపర్తి 14 వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మంచారి ని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎలాంటి అధైర్యపడాల్సిన అవసరం లేదని ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని వారికి మనో ధైర్యాన్ని కల్పించారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు మార్చి 13 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి సరోజిని ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న శిరీ షను బుధవార ఎ మ్మెల్యే తూడి మే ఘారెడ్డి పరామ ర్శించారు. ప్రమా దానికి సంబంధిం చిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తోమాలపల్లి గ్రామ మాజీ సర్పంచు సురేందర్ గౌడ్ పరా మర్శిం చి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం మున్సిపల్ కేంద్రంలో అద్వైత్ నూతన ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంతం దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, గంధం రాజశేఖర్, వెంకటేశ్ సాగర్, షచల్, ఉమేష్ గౌడ్ ఉన్నారు.

## ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు..

**మల్దకల్ మార్చి 13 ప్రభాతవార్త:** మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సాధారణ పరీక్షలు ముగిసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ నరసింహులు, డిపార్ట్‌మెంటల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్కాడు తనిఖీ చేసి ప్రశాంతంగా జరుగుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇంటర్మిడియట్‌పరీక్షల్లో భాగంగా మొదటి సంవత్సరం రసాయన శాస్త్రం వాణిజ్య శాస్త్రం పరీక్షలు జరిగినట్లు ఈ పరీక్షలకు గాను మొత్తం 132 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 128 మంది హాజరైనట్లు నలుగురు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

## సభ ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16 నిర్వహిస్తున్న బహిరంగ సభకు ప్రధాని మోడీ విచ్చేస్తున్నారని, ఆ సభ ఏర్పాట్లను బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ సభ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోడీ జిల్లాకు వస్తున్న సందర్భంగా సభ ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను, కొత్తగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ కొద్ది కాలంలోనే ప్రజలను మోసం చేస్తున్న తీరు పట్ల ప్రజలు చాలా వ్యతిరేకంగా ఉన్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మోడీ ప్రభుత్వ మరోసారి అధికారం చేపడుతుందన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు, అభిమానులు, కార్యకర్తలుఅధికసంఖ్యలోవిచ్చేసివిజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు


మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి13 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో కవయిత్రి మొల్ల మాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 16వ శతాబ్దానికి చెందిన ఏకామ్ర నాథుడనే చరిత్రకారుడు తన ప్రతాపచరిత్రలో మొల్లను పేర్కొన్నారు. అందులో పేర్కొన్న సాంఘీక పరిస్థితులను బట్టి మొల్ల సుమారుగా 1581కి ముందుగా జీవించి ఉండేదన్నారు. ఈమె అజన్మబ్రహ్మాచారిణి అని చెప్పారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షులు దేవర్ల నర్సింహ్మా, కోశాధికారి రాజశేఖర్, సత్యం, లక్ష్మయ్య, చంద్రయ్య, శేఖర్, పర్వతాలు, సంతోష్, శాలివాహన నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు


పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఎ.సురేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, మార్చి 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ రాష్ట్రం లోని ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 11 రోజులు కొనసాగాయి. బుధవారంతో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగిసాయని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఎ.సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డిమాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యార్థులు ఒక్కరు కూడా డిబార్ కాకుండా పరీక్షలు మంచిగా రాశారన్నారు. పట్టణంలోని 7 పరీక్ష కేంద్రాల్లో 1588మంది విద్యార్థులకు గాను 1475 మంది విద్యార్థులు హాజరయ్యారని, 113మందివిద్యార్థులు గైర్హాజరైనట్లుసురేందర్‌రెడ్డితెలిపారు. పరీక్షలనిర్వహణకు సహకరించిన కస్టోడియన్, డీఓ, సీఎస్ వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇన్విజిలేటర్లకు సురేందర్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బిజెపి నాయకులకు సన్మానం



**గద్వాల ప్రతినిధి మార్చి 13 ప్రభాతవార్త:** బిజెపి నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బుధవారం గద్వాల లో జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో డీకే అరుణను మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ పద్మావతి, కౌన్సిలర్ పాండులు సన్మానం చేశారు. బంగ్లాలో డీకే అరుణకి, ఎంపీ రాములుకి, నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్‌కిబండల పద్మావతి వెంకట్రాములు, బండల పాండులు సన్మానం చేశారు.

## 15న విద్యార్థులు ఎంపిక

**గద్వాల ప్రతినిధి మార్చి 13 ప్రభాతవార్త:** హైదరాబాదన పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశం కొరకు అర్హులైన దరఖాస్తు దారులను లక్కిడిప్ ద్వారా ఎంపిక చేయబడుతుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి.సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతి ప్రవేశం కొరకు అర్హులైన షెడ్యూల్ కులాల విద్యార్థిని విద్యార్థులు 10 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 15న సాయంకాలం 3 గంటలకు ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ముసిని వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లక్కిడిప్ ద్వారా ఎంపిక చేయబడుతుందని దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులందరు హాజరు కాగలరని తెలిపారు.

## ఉపముఖ్యమంత్రికి ఐఎఫ్‌టియు వినతి



**మక్తల్, మార్చి 13 ప్రభాతవార్త:** మక్తల్ ప్రజాదీవెన సభకు వచ్చిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు సమర్పించిన వినతి పత్రంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతినెల వేతనాలు ఇవ్వాలని, వారిని పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయాలని, కనీస వేతనం జిఓలు అమలు చేయాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రతి ఏటా బోనస్ ఇవ్వాలని, ప్రతి ఏడు వేతన ఇంక్రిమెంట్లు చేయాలని, కనీస వేతనం జిఓలు అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు బోయిన్‌పల్లి రాము, ఏజి భుట్టో, నర్సింహులుగౌడ్, తాయప్ప పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

**-ముదిరాజ్ మహాసభ యువజన అధ్యక్షులు జమ్ముల శ్రీకాంత్**



**కల్వకుర్తి, మార్చి 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మ కమని ముదిరాజ్ మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు జమ్ముల శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం పట్ల యావత్ ముదిరాజ్ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా తమ సామాజిక వర్గం ఆర్థిక, సామాజిక, సాధికారతతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.

# కొత్త ఓటరు జాబితా దరఖాస్తులను పూర్తి చేయాలి


తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రామచందర్

**ఇటిక్యాల, మార్చి 13 ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 18 ఏళ్ల నిండి కొత్తగా ఓటుహక్కు కోసం నమోదు చేసుకున్న దరఖాస్తులను విచారించి పూర్తి చేయాలని అలాగే మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను కూడా సకాలంలో పూర్తి చేయాలని అలాగే పెండింగ్ లోకల్ ధరణి దరఖాస్తులను విచారించి అలాంటి దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆర్డీఓ రామచందర్ తహసిల్దార్ నరేందర్‌ను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన రామచందర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు దరఖాస్తులు ఫామ్ నంబర్ 6,7,8 దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తప్పులు లేకుండా ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్ ధరణి దరఖాస్తులను కూడా సక్రమంగా ఉన్న దరఖాస్తులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ భీమ్‌సేన్‌రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల, మార్చి 13 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా తెలంగాణ ప్రజలకు అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం మాట నిలబెట్టుకున్న సందర్భంగా బుధవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌లతో ఏర్పాటు చేసిన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాబి . షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీసర్పంచ్ జోగుల రవి మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, 200ల యూనిట్లలోపు ఉచిత కరెంటు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి పథకాన్ని 100 రోజుల్లో అమలు చేసి చూపించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ మెడికల్ మద్దిలేటి యాదవ్, సీనియర్ నాయకులు కొండపేట నర్సింహులు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, బజారన్న, రాజు, అంజి, రవి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

# కార్పొరేషన్లు ఉప కులాల వారిగా కేటాయించడం హర్షణీయం


జేఏసీ ఇంచార్జ్ నారామన్ ప్రవీణ్ కుమార్

**కొత్తకోట, మార్చి 13, ప్రభాతవార్త:** కార్పొరేషన్లు ఉప కులాల వారిగా ఏర్పాటు చేస్తాననడం హర్షించతగ్గా విషయమని మాదిగ సమ్మేళనం జేఏసీ ఇంచార్జ్ నారామన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలోని చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశామని తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు సహచర క్యాబినెట్ మంత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎక్కువ జనాభా కలిగిన మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12 శతం రిజర్వేషన్లు కల్పించాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ వస్తూ ఉన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గతంలో అందించేవి తద్వారా గతంలో అందించేవి తద్వారా మాదిగ ఉపకులాలు మాల ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వాల దృష్టికి కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించాలని గతంలో డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ డిమాండ్ ను పరిగణానికి తీసుకొని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో కార్పొరేషన్లు ఉప కులాల వారీగా ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా జనాభా దామాషా ప్రకారం గా దళితులందరికీ అంబేద్కర్ అభయహస్తం పథకం 1000 కోట్లు కేటాయించడం సంతోషించదగ్గ విష యమన్నారు. వెనకబడ్డ దళితులందరికీ సమన్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగా జేఏసీ నాయకులు శేషన్, విక్రమ్ రాజు, నారామన్ రవి ,కిరణ్, నవీన్, జనాంపల్లి కుమార్, ప్రసాద్, నాగరాజు, సుమంత్, భరత్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

- ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం
- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తిటౌన్, మార్చి 13 ప్రభాతవార్త:** ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లారైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే మంత్రివర్గంలో ఆర్యవైశ్య కార్పొ రేషన్‌కు ఆమోదం తెలుపడం చాలా సంతోషకరమన్నారు. ఆర్యవైశ్యు లందరు సీఎం రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో నాయకులు బొమ్ము ఆంజనేయులు, శివ్వ జగదీశ్వర్, చిగుళ్లపల్లి శ్రీధర్, కల్వ మనోహర్, బచ్చు ఎల్లయ్య, తర్నికల్ శ్రీనివాస్, కొండూరు కృష్ణయ్య, ఉప్పు ఆంజనేయులు, దుగ్గి అశోక్, మిర్యాల రాజయ్య, గుగ్గిళ్ల శంకర్, వాసా శేఖర్, గండె రవి, సుధాకర్, కృష్ణయ్య, దాచేపల్లి తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

# ఉదయ్ మెమోరియల్‌లో 'ఈ డాక్ డే'


చిన్నారుల ప్రదర్శనలను తిలకిస్తున్న కరస్పాండెంట్ బాద్మి వీణాశివకుమార్


మాట్లాడుతున్న కరస్పాండెంట్ బాద్మి వీణాశివకుమార్

**జడ్చర్ల, మార్చి 12, ప్రభాతవార్త:** జడ్చర్లలోని ఉదయ్ మెమోరియల్ హై స్కూల్‌లో ఈ డాక్ డే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు పాఠశాల యాజమాన్యం ప్రతి ఏటా ఏదో ఒక ప్రత్యేకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా బుధవారం ఈ డాక్ డేతో పాటు సైన్స్ డే అనే కార్యక్రమాన్ని చేపట్టారు. జడ్చర్ల పట్టణంలో ఉదయమెమోరియల్ హైస్కూల్ కరస్పాండెంట్‌గా గత 35 సంవత్సరాలుగా పాఠశాలనుడుపుతున్నాను. ఒక ప్రవేటు పాఠశాల అయినప్పటికి లాభాపేక్షలేకుండ మధ్యతరగతి వారు కూడా లాభం కలగాలి, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇడాక్ డే మరియు సైన్స్‌ఫేర్‌ను 6 తరగతి నుండి 10వ తరగతి వరకు రెండు కలిపి ఈడాక్ డేతో పాటు సైన్స్ డే నిర్వహిం చడం జరిగింది. దీని వల్ల పిల్లల్లో చెప్పింది వినడమే కాకుం డా చేసి చూపించడం వల్ల పిల్లలు ఎంతో నేర్చుకోవడం జరుగుతుంది. ఆక్టి విటీ బేస్డ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్య క్రమాలను నిర్వహించడం జరుగు తుంది. దీనికి పిల్లల తల్లిదండ్రులు కూడా ప్రోత్స హించడం వల్ల చాలా సంతో షంగా ఉంది అని స్కూల్ కరస్పాండెంట్ బాద్మి వీణాశివకుమార్ తెలిపారు. చిట్టి చేతులతో పెద్దపెద్ద ప్రయోగాలు చేపట్టి అందరినీ ఆకట్టుకన్నారు. ట్రాన్స్‌పోర్ట్, విశ్వం, గ్లోబ్, తదితర ప్రయోగాలను చార్ట్‌ల ద్వారా, వివిధ రకాల వస్తువుల తయారు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





ఆకట్టుకున్న చిన్నారుల ప్రయోగాలు

## నాగర్‌కర్నూల్‌లో మోడ్రన్ దోబిఘాటాను నిర్మించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మోడ్రన్ దోబిఘాటాను నిర్మించాలని జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోడ్రన్ దోబి ఘాట్లు రాష్ట్ర వ్యాప్తంగా 141 మున్సిపాలిటీల్లో ఒక్కొక్క దోబి ఘాట్‌కు రూ.2 కోట్ల చొప్పున నిధులు కేటాయించారని, దానిలో భాగంగానే నాగర్‌కర్నూల్ మున్సిపాలిటికి కూడా 2కోట్లు నిధులు కేటాయించినప్పటికి నేటికి నిర్మాణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమని వారన్నారు. ఇప్పటికైన సంబంధిత ప్రభుత్వయంత్రాంగం స్పందించి పనులు ప్రారంభించాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాఅధ్యక్షులు బాలస్వామి, మండల అధ్యక్షులు కొత్ర మల్లేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన, ఉపాధి అవకాశాలు లేకవలసలు వెళ్తున్న నాగర్‌కర్నూల్ జిల్లారజక కలస్థులకు ప్రభుత్వ మోడ్రన్ దోబి ఘాట్లను నిర్మించాలన్నారు. దోభిఘాట్లను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని సూచిస్తూ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి బాలకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ సింగరాజుల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గున్న సురేష్, మండల ప్రధాన కార్యదర్శి కానుగుల మల్లేష్, పట్టణ అధ్యక్షులు కొత్ర శివశంకర్, పట్టణ కార్యదర్శి కొత్రదినేష్; నర్సింహ్ములు, ముత్యాలు, ఆవంచ శాంతయ్య ఉన్నారు.

## ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం



**కల్వకుర్తిరూరల్, మార్చి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లికట్ట ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులైన సందర్భంగా కలెక్టర్‌గా భానుకుమార్, డీఈఓగా మొహమ్మద్ సయ్యద్, ఎంఈఓ వర్షిత్, ప్రధాన ఉపాధ్యాయులుగా గణేష్ మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. స్వపరిపాలన దినోత్సవానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధన చేయడంతో వారిలో ఉన్న సృజనాత్మక శక్తి బయటకు వస్తుందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయురాలు చంద్రకళ, స్వప్న, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి తదితరులు ఉన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

**కల్వకుర్తి, మార్చి 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పలు కేసుల్లో పట్టుబడ్డ 10 వాహనాలకు వేలం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు ఏడు వాహనాలను వేలంలో కొనుగోలు చేశారని, వాహనాల వేలంలో రూ.3,80,240ల ఆదాయం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే 38శాతం అధికంగా ఆదాయం వచ్చిందన్నారు.

## సాతర్లలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట


వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల, మార్చి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాతర్ల గ్రామంలో వాల్మీకి సోదరులు సమన్వయంతో గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రత్యేక పూజలు చేసి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, వాల్మీకి సంఘం నాయకుడు తిమ్మాపురం నారాయణ నాయుడు పాల్గొన్నారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ జయచంద్రారెడ్డి, కొండేరు గ్రామపోతురాజు శంకరమ్మ, సేవాదళం ట్రస్టు ఛైర్మన్ పోతు రాజు సోమనాద్రి తదితరులు వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనగా వాల్మీకి సంఘం సోదరులు పాల్గొన్న అతిథులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టకార్యక్రమంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సాతర్ల గ్రామ మాజీ సర్పంచ్ వెంకటన్నగౌడ్, గ్రామ వాల్మీకి నాయకుడు రామానాయుడు, గ్రామ వాల్మీకి నాయకులు పలు గ్రామాల ఆల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**రాజాపూర్, మార్చి13 ప్రభాతవార్త:** వరి పంటలో తెగుళ్ళ, జింకులోపం, కాండం తొలిచి పురుగుల నివారణతో అధిక దిగుబడి వస్తుందని ఏరువాక కేంద్రం ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ భారత్ భూషణ్, మండల వ్యవసాయ అధికారి నరెందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారము మండలంలోని రాయపల్లి, గుండ్లపొట్లపల్లి, మోత్కులకుంట తండా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను డాట్ సెంటర్ (ఏరువాక కేంద్రం) కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త భరత్‌భూషణ్, రాజాపూర్ మండల వ్యవసాయ అధికారి నరెందర్ ముదిరాజ్ పరిశీలించారు. రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న, జొన్న పంటలను పరిశీలించిన తర్వాత రైతులకు పలు సూచనలు చేశారు. వరిలో కాండం తొలుచు పురుగు, తెగుళ్ల జింకు లోపం లాంటివి నివారిస్తే అధిక దిగుబడి వస్తుందని రైతులకు తెలియజేశారు. వాటి నివారణకు వివిధ రసాయన మందులను సమాయానుకూలంగా వాడాలని సూచించారు. వరి పొలంలో జింక్‌లోపం, సూక్ష్మ పోషక లోపాలు, చౌడు సమస్యను గమనించాలని వీటి నివారణకు ఆరుతడి విధానం పాటించి జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటికి, 19,19,19 పది గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని చౌడు నివారణకు పంట కోత తర్వాత జనుము లేదా జీలుగ విత్తనాలు చల్లుకొని 45 రోజుల తర్వాత పూత దశలో కలియదున్నుకోవాలని చెప్పారు. అదేవిధంగా కలుపు నివారణ సకాలంలో చేసుకోవాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త భరత్‌భూషణ్, మండలవ్యవసాయాధికారి నరెందర్‌తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక, శ్రీనివాసులు, రైతులు నర్సింహులు, గుండ్లపొట్లపల్లి మాధవరెడ్డి, కమ్మదనం నర్సిములు, సాయిలింగం, రాయపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**రాజాపూర్, మార్చి 13 ప్రభాతవార్త:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్య సాధ్యమని తల్లిబిడ్డకు ఎంతో సురక్షితమని సిడిపిఓ మెహరున్నిసా బేగం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ముదిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడి ఒకటవ సెంటర్‌లో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ గుడ్లు, చేపలు, ఆకు కూరలు, పప్పులు, వివిధ రకాల పండ్లు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యానికి కావలసిన పోషకాలను అందిస్తూ రక్తహీనతల లాంటి వ్యాధులను దూరం చేస్తాయని పౌష్టికాహారం తీసుకున్నప్పుడే గర్భిణీ స్త్రీలు, తల్లిబిడ్డలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. కనుక పౌష్టికాహారం ఎంతో అవసరమని గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి, ఉపాధ్యాయులు కన్నయ్య, అంగన్‌వాడి టీచర్లు యు. అలివేలు, పి. రేణుక, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, ఆశ కార్యకర్త రాధా, ఆయమ్మలు, బాలమ్మ, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.

# డికె అరుణకు ఎంపి అభ్యర్థిగా టికెట్ కేటాయించడంపై హర్షం



సంబరాలు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**దేవరకద్ర,మార్చి 13 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ఇంఛార్జి కొండా ప్రశాంత్‌రెడ్డి ఆదేశానుసారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి డికె అరుణమ్మకు టికెట్ వచ్చినందున బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, బిజెపి శేఖర్, కొండ నాగిరెడ్డి, దేవన్నసాగర్, స్టేషన్ సత్యనారాయణ, కొండా వెంకటేశ్వర్‌రెడ్డి, దొడ్ల శ్రీనివాస్‌రెడ్డి, రాచాల రాజు, అరుణ్‌కుమార్, కల్వ నరేష్ ఆంధ్రజ్యోతి, అంజి, అరవింద్, కెపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, విద్యాసాగర్, చింటూ, సమీర్, అమీర్, సాయి, భాస్కర్,రవి,వాకిటి అంజి, డోకూర్ కురుమూర్తి, హోటల్ అంజి, తిమ్మన్న, వెంకట కృష్ణయ్య, బోయ రాము, పులి వీరేష్ పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం

**వనపర్తి టౌన్,మార్చి 13,ప్రభాతవార్త :** ల్యాబ్ టె క్నీషియన్ దినోత్స వం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో సితార ఫంక్షన్ హాల్ లో ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ పిలుపుమేరకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.ఎమ్మె ల్యేకి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. బుధవారం నాడు ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులకు తినిపించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్‌కి వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్‌కి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కవాతు నిర్వహించడం జరుగుతుందని సిఐ శివశంకర్ తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధ వారం సాయంత్రం దామరగిద్ద మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కానుకుర్తి, గుడముంకన్ పల్లి గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పో లీసు బలగాలు (ఐటిబిపి) కవాతు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా నారా యణపేట సిఐ శివశంకర్ మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని సిఐ తెలిపా రు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రతా భావం లేకుండా భరోసా కల్పిస్తామని సిఐ తెలిపారు. కార్యక్రమంలో దామరగిద్ద ఎస్సై వసంత, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**కొత్తకోట,మార్చి 13,ప్రభాతవార్త :** కొత్తకోట పట్ట ణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు శ్రీదే వి థియేటర్ యజమాని రామకృష్ణ రెడ్డి గుండె పోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,ఏఐసీసీ కార్యదర్శి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి మృతదేహానికి పూ లమాల వేసి నివాళులర్పించారు.అదేవిధంగా దేవ రకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబా న్ని పరామర్శించారు.వీరితోపాటు జడ్పీవైస్ చైర్మ న్ వామన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,కృష్ణారెడ్డి,మెస్త్రి శ్రీను,లతీఫ్,బాలస్వామి,శేఖర్ రెడ్డి, శివ రాములు,కరాటే శివ,శ్రీకాంత్,నాగన్న యాదవ్,బాలనారాయణ, రాములు, మాసన్న సాయిలు తదితరులు ఉన్నారు.

## ఎంపీ టికెట్ నాకే వస్తుంది

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 13, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ టికెట్ తనకే వస్తుందని బీజేపీ రాష్ట్రకోశాధికారి బండారిశాంతి కుమార్ ధీమా వ్యక్తం చేశారు.బుధవారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 2014, 1019 లో టికెట్ తనకు ఇవ్వలేదని,రెండెసార్లు పార్టీకోసం టికెట్ త్యాగంచేశానని,ఈ సారి మాత్రం తనకే వస్తుందని పేర్కొన్నారు. బీసీ బిడ్డ అ యిన తనకే టికెట్ కేటాయించాలని అధిష్టానానికి ఇప్పటివకే వివరించిన ట్లు తెలిపారు. పాలమూరు ఎంపీ టికెట్‌కు పెద్ద ఎత్తున పోటీ ఉన్నందుకే మొదటి లిస్ట్‌లో ప్రక టించిన 9మంది అభ్యర్థుల్లో మమహబూబ్‌నగర్ అభ్యర్థి పేరు ప్రకటించలేదని తెలిపారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..

**చిన్నచింతకుంట,మార్చి 13 ప్రభాతవార్త :** మండ ల కేంద్రంలోని సాందీప పాఠశాలలో బుధవారం స్వయ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను చక్కగా బోధించారు. విద్యార్థులు డీఈఓ, ఎంఈఓ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుగా 26 మంది ఉపాధ్యా యులుగా వ్యవహరించారు. వీరిలో ప్రతిభ కనబ ర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల కరస్పాం డెంట్ కాంతయ్య, ప్రిన్సిపాల్, కృష్ణయ్యలు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, నవీన్, అశోక్, రేవతి, రాగిణి, కవిత, ఫాతిమా, శ్రీలత, రేష్మా, అశ్విని పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి

**కల్వకుర్తి, మార్చి13 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 16వ శాతాబ్దానికి చెందిన ఏకామ్ర నాథుడనే చరిత్రకారుడు తన ప్రతాపచరిత్రలో మొల్లను పేర్కొన్నారు. అందులో పేర్కొన్న సాంఘీక పరిస్థితులను బట్టి మొల్ల సుమారుగా 1581కి ముందుగా జీవించి ఉండేదన్నారు. ఈమె అజన్మబ్రహ్మాచారిణి అని చెప్పారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షులు దేవర్ల నర్సింహ్మా, కోశాధికారి రాజశేఖర్, సత్యం, లక్ష్మయ్య, చంద్రయ్య, శేఖర్, పర్వతాలు, సంతోష్, శాలీవాహన నాయకులు తదితరులు ఉన్నారు.

## 'పది' విద్యార్థులకు ఫ్రీ బస్

- ఉచిత ప్రయాణం అవకాశం కల్పించిన ఆర్టీసీ
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి వెల్లడి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 13, ప్రభాతవార్త:** పదో తరగత పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అవకాశం కల్పిస్తున్నట్లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి వెల్లడించారు. బాలికలు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు చూపించి టికెట్ పొందాలని, బాలురు మాత్రం తమ హాల్ టికెట్ చూయించి ఉచిత ప్రయాణం అవకాశం పొందాలని ఆమె సూచించారు. తమ గమ్యస్థానంనుంచి పరీక్ష కేంద్రం వరకు ఉదయం సాయంత్రం రెండు సార్లు ఉచిత ప్రయాణం పొందవచ్చని తెలిపారు. ప్రయాణికులు, ముఖ్యంగా పరీక్షలు రాసేబ విద్యార్థులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఇబ్బందులు పడొద్దని ఆర్టీసీలో సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని 10 ఆర్టీసీ డిపోలు ఉచిత ప్రయాణ సదుపాయం ఉందని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# దేశ భద్రత, అభివృద్ధి మోదీతోనే సాధ్యం

- అలంపూరులో బిజెపికి బలమైన క్యాడర్ ఉంది
- నాగర్‌కర్నూల్ పార్లమెంటు బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ
- నడిగడ్డ అభివృద్ధి బిజెపితో సాధ్యం
- ఎంపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్

**అలంపూర్ మార్చి13 ప్రభాతవార్త:** దేశ భద్రత, అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని దేశ ప్రజలు మరోసారి నరేంద్రమోదీ నాయకత్వం కోరుకుంటున్నారని బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, ఎంపీ రాములతో కలిసి దక్షిణ కాశీ అయిన ఐదవ శక్తి పీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అమ్మవారి దర్శనం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో మోదీ మరోసారి ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. అందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంపూర్ణ ఆయురారోగ్యాలతో పాటు అమ్మవారి సహకారాలు ఆశీస్సులు మెండుగా ఉండాలని జోగులాంబ మాతను ప్రార్థించినట్లు తెలిపారు. మోదీ నాయకత్వంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లోనే అభివృద్ధి చెందినటువంటి ప్రథమ దేశంగా తీర్చిదిద్దేందుకు శక్తిని అమ్మవారు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. మోడీపై ఉన్న నమ్మకం విశ్వాసంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా అత్యధికంగా 12 నుంచి 15 స్థానాలను భారతీయ జనతా పార్టీ గెలుచుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ మళ్లీ ప్రధానిగా ఉంటేనే ఈ దేశానికి భద్రత ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు మహిళలు, యువకులు మోదీ నాయకత్వం కోరుకుంటున్నట్లు ఆమె అన్నారు. నడిగడ్డ ప్రాంతమైన అలంపూర్, గద్వాల అభివృద్ధి చెందాలంటే అది బిజెపితోనే సాధ్యమని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రధాన మంత్రి మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఐదేళ్లుగా నాన్నాకి సహకరించారని ఆయన ఎంపీగా ఉన్న హయాంలో ఆలయాల అభివృద్ధి కోసం ప్రసాద్ స్కీం గద్వాల రైల్వే లైన్ కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాయంతో భారత్ మాల ద్వారా రవాణా సౌకర్యం మెరుగుపడిందని తెలిపారు. మీ అందరి సహకారంతో ఆశీర్వదిస్తే రాబోయే ఐదేళ్లలో మెరుగైన సేవలు అందిస్తారని ఆదరించాలని కోరారు. ఈ నెల 16న ప్రధానమంత్రి నరేంద్రమోదీ జిల్లాలో పర్యటిస్తున్నారని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, నాయకులు జక్క రఘునందన్ రావు, లోక్‌నాథ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సుధాకర్ రావు, సంగాల అయ్యపు రెడ్డి, మురళికృష్ణ, పిడుగు వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.





అమ్మవారి సన్నిధిలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్

# ఎమ్మెల్యే యెన్నం ఆలోచన.. అనుచరుల ఆచరణ

## పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 13 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలోని 23వ వార్డు పాత పాలమూరులో బుధవారం 7,8,9 వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. వివిధ సందర్భాలలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలవడానికి వచ్చినవారు బొకేలు, శాలువాలు తెచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎవరైనా ఏ విషయంలోనైనా నన్ను కలవడానికి వచ్చిన బొకేలు, శాలువాలు, పూలదండాలు వద్దు అని వాటివలన ఎవరికి ఉపయోగం లేదని వాటి స్థానంలో పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు, పెన్నులు తెచ్చివ్వాలని ఎమ్మెల్యే సందర్శకులకు సూచించడంతో చాలామంది ఎమ్మెల్యేను కలిసిన సందర్భంగా బొకేలు, శాలువాలకు బదులుగా పుస్తకాలను అందజేశారు. వాటిని ఎమ్మెల్యే గత నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే పేద విద్యార్థులకు అందజేశారు. ఇంకా మిగిలిపోయిన పుస్తకాలను పేద విద్యార్థులకు అందజేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బందికి 23వ వార్డు నాయకులను ఆయన ఆదేశించారు. అందులో భాగంగా బుధవారం 23వ వార్డులో 7,8,9వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది, 23వవార్డు నాయకులుఎల్లంగారి భరత్, ఎల్లంగారి రవి, షకీల్, ముఖ్రం, శివ, సుజాహిద్, శంకర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలను, పెన్నులు పంపిణీ చేస్తున్న క్యాంపు కార్యాలయ సిబ్బంది

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు..

# తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

- గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్

**అయిజ మార్చి 13 ప్రభాతవార్త:** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీసు విధులు ఉండాలని, ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీసు అధికారులకు ఆదేశించారు. బుధవారం అయిజ పోలీసుస్టేషన్‌ను సందర్శించినేరుగా బాధితులతో ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం గతంలో నమోదు అయిన కేసులను పరిశీలించారు. ఫిర్యాదుదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరణ ...మండల ప్రజలకు ఈరోజు అందుబాటులో ఉంటానని రెండు రోజుల క్రితం పత్రికా ప్రకటన ద్వారా ఎస్పీ తెలియజేసినందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన 17 మంది ఫిర్యాదు దారుల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో స్వయంగా మాట్లాడి అట్టి ఫిర్యాదుల వివరాలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు సంబంధించి ప్రేమ పెళ్లి చేసుకున్న తమకు భద్రత కల్పించాలని,కేసు నమోదు అయిన అరెస్టు చేయకపోవడం గురించి, ఆడపిల్లలు పుట్టారని భర్త వదిలేశాడని, డబ్బులు తీసకుని ఇంటి పక్క వారు ప్లాట్ ఇవ్వలేదని, పక్క పొలం వారు భూమిని కబ్జా చేశారని, తాతల కాలం నుండి వచ్చిన భూమిని బాగా పరిష్కారాలు చేయకుండా అడ్డుకుంటు న్నారు. సైబర్ క్రైమ్ మోసాల గురించి, పక్క పొలం వారు మాపై దాడి చేసి మా పై కేసు పెట్టారని, భర్త వేధిస్తున్నాడు అని, ముగ్గురు పిల్లలు ఉన్న మహిళకు తన భర్త చనిపోగా బాగా పరిష్కారాలు చేయడం లేదని వంటి ఫిర్యాదులు రాగ జిల్లా ఎస్పీ వాటిని పరిశీలించి భార్య భర్తలు ఫిర్యాదులపై వెంటనే కౌన్సిలింగ్ కు పంపాలని, సైబర్ క్రైమ్‌కు సంబంధించి ఫ్రీజ్ చేసిన అమౌంట్ ను కోర్టు అనుమతి ద్వారా బాధితులకు అప్పగించాలని అన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుపై పకడ్బందీగా విచారణ చేసి వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఎస్సై, సిఐని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కె.సత్యనారాయణ, శాంతినగర్‌సిఐరత్నం,ఐజఎస్సై విజయ్‌భాస్కర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం



# మార్చిలోనే మంట..

**మహబూబ్‌నగర్, మార్చి 13, ప్రభాతవార్త:** ఏప్రిల్,మే నెలలో పెరగాల్సిన ఎండ తీవ్రత ఈసారి మార్చి ఆరంభం నుంచే మొదలైంది. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతుండడంతో జనాలు బయటకు రావడానికి జంకుతున్నారు. మార్చి, ఏప్రిల్, మే మూడు నెలలపాటు వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం 11 గంటలు దాటిందంటే ఎండ వేడిమికి రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. మధ్యాహ్నం వేళలో బయటకు వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత ఎక్కువైంది. ఈ ఏడాది ఉష్ణోగ్రత మార్చిలోనే గరిష్ఠానికి చేరుకుంటున్నది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సగటున 3నుంచి4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది కూడా ఎండతీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరిస్తున్నది. వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అవరమైతేనే బయటకు రావాలని సూచిస్తున్నారు.వడదెబ్బతగిలే అవకాశంఎక్కువగా ఉందని ఇండ్లలోనే ఉండాలని హెచ్చరిస్తున్నది. గత ఏడాది జూలై నుంచి ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్నది.వర్షాలు తక్కువగా కురి యడం, సాధారణం కంటే తక్కు వర్షపాతం నమోదు కావడం ఎండ తీవ్రత పెరిగేందుకు కారణాలుగా చెప్పవచ్చు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని ఐదు జిల్లాలో ఇప్పటికే ఎల్లో జోన్‌లో ఉండగా ఆరంజ్ జోన్‌కు చేరువలో ఉన్నాయి.చిన్న పిల్లలు, వృద్ధులను అవసరమైతే తప్పా అనవసరంగా ఉండలకు బయటకు పంపొద్దని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఒక వేళ బయటకువెళ్లిన నీళ్లబాటిల్ వెంట తీసుకెళ్లాలని, తరుచూ నీళ్లు తాగాలని చెబుతున్నారు. ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకట్లు ఉంచుకోవడం మంచిదని,పండ్ల రసాలు ఇంట్లోనే తయారు చేసుకోవడం ఆరోగ్యానికి మేలు అని సూచించారు.

శీతలపానీయాల వైపు పరుగులు: పేదోడి ఫ్రిడ్జ్‌కు గిరాకీ పెరిగింది. చల్లనీ నీళ్లు తాగి ఎండలనుంచి కొంతైనా ఉపశమనం పొందుదామని తాగునీటి కుండలను కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు ఎండల తీవ్రతకు జనాలు సేదతీరేందుకు వివిధ మార్గాలను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా శీతల పానీయాలు తాగేందుకు జ్యూస్ సెంటర్లు, చల్లదనం కోసం పార్కులను ఆశ్రయిస్తున్నారు. వీటితోపాటు ఐస్ క్రీం పార్లర్లు, చెరుకు రసం, మజ్జిక, నిమ్మరసం దుకాణాలకు గిరాకీ బాగా పెరిగింది. దాదాపు రాష్ట్రమంతా ఇదే పరిస్థితినెలకొనే అవకాశంఉందనిఅధికారులు చెబుతున్నారు. ఎకదారిపొడవునా రహదారుల వెంట నిమ్మరసం బండ్లు, చెరుకురసం బండ్లు వెలిశాయి.

## కాంగ్రెస్‌లోకి మర్రి ?

- నేడో, రేపో చేరే అవకాశం
- మల్కాజ్‌గిరి ఎంపీగా బరిలో ..



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 13, ప్రభాత వార్త:** బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ పడుతున్నది. ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటి నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు సహా ఆయన కుమారుడు భరత్ బీజేపీలో చేరగా, భరత్‌కు అధిష్టానం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే. మర్రి జనార్దన్ రెడ్డి కుడి భుజం, షాడో ఎమ్మెల్యేగా పేరున్న డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి ఇప్పటికే రాములుతో కలిసి బీజేపీలో చేరగా, వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి కూడా అదే రోజు కమలం గూటికి చేరారు. ఇదిలా ఉండగా నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ఆయన సన్నిహితుల ద్వారా తెలిసింది. ఇదిలా ఉండగా దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఒకటైన 30లక్షలకు పైగా ఓటర్లున్న మల్కాజ్‌గిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి జనార్దన్‌రెడ్డి బరిలో ఉంటారని సమాచారం. టికెట్ ఆశించి పార్టీలో చేరుతున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్‌లో మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేస్తారని వార్తలు వినిపించినా గులాబీ బాస్ మాత్రం సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికే మరో చాన్స్ ఇచ్చారు. మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఎలాగైనా గెలవాలనే ధీమాతో అడుగులు వేస్తున్నారు. ఏది ఏమైనా పార్టీ నిర్ణయం ప్రకటించే వరకు వేచి ఉండాల్సిందే. అసెంబ్లీ ఎన్నికల ముందే గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరితా, ఎమ్మెల్సీలు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి కారుదిగి హస్తంగూటికి చేరిన సంగతితెలిసిందే. కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యేగా, కూచకుళ్ల కుమారుడురాజేశ్‌రెడ్డి నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ శాసన సభ్యుడిగా గెలుపొందారు.

# నాగర్‌కర్నూల్‌లో మోడ్రన్ దోభిఘాటాను నిర్మించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మోడ్రన్ దోబిఘాటాను నిర్మించాలని జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోడ్రన్ దోభి ఘాట్లు రాష్ట్ర వ్యాప్తంగా 141 మున్సిపాలిటిల్లో ఒక్కొక్క దోభి ఘాట్‌కు రూ.2 కోట్ల చొప్పున నిధులు కేటాయించారని, దానిలో భాగంగానే నాగర్‌కర్నూల్ మున్సిపాలిటికి కూడా 2కోట్లు నిధులు కేటాయించినప్పటికి నేటికి నిర్మాణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమని వారన్నారు.ఇప్పటికైన సంబంధిత ప్రభుత్వయంత్రాంగం స్పందించి పనులు ప్రారంభించాలన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాఅధ్యక్షులు బాలస్వామి, మండల అధ్యక్షులు కొత్త మల్లేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన,ఉపాధి అవకాశాలు లేకవలసలు వెళ్తున్న నాగర్ కర్నూల్ జిల్లారజక కలస్థులకు ప్రభుత్వ మోడ్రన్ దోభి ఘాట్లను నిర్మించాలన్నారు. దోభిఘాట్లను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని సూచిస్తూ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి బాలకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ సింగరాజుల ఆంజనేయులు,జిల్లా కార్యదర్శి గున్న సురేష్, మండల ప్రధాన కార్యదర్శి కానుగుల మల్లేష్, పట్టణ అధ్యక్షులు కొత్త శివశంకర్, పట్టణ కార్యదర్శి కొత్తదినేష్; నర్సింహ్మలు,ముత్యాలు, ఆవంచ శాంతయ్య ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్

# అరుణమ్మకు అభినందనలు



డీకే అరుణను సన్మానిస్తున్న నేతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 13, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించడంతో పాలమూరులో పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. మహబూబ్‌నగర్‌లోని డీకే అరుణ ఇంటి వద్ద కోలాహలం నెలకొన్నది. కార్యకర్తలు , నాయకులు , అభిమానులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకొని ఆమెకు సన్మానం చేస్తున్నారు. శాలువాలు కప్పి మిఠాయిలు తినిపించి తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. కార్యకర్తలు భారీ ఎత్తున పటాకులు కాల్చి అభినందనలు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీ శ్రీనివాసరెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదరినశ సాహితీరెడ్డి , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంబురాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు